
జ్యోతినగర్: బతుకమ్మలతో మహిళలు


మంథనిలోని గాంధీచౌక్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పెద్దపల్లి పట్టణంలో..


యైటింక్లయిన్‌కాలనీ: డ్రిల్లింగ్ డిపార్ట్‌మెంట్ చౌరస్తాలో..


జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో..


కాల్వశ్రీరాంపూర్ ఇదులాపూర్‌లో ..

ఎంగిలిపూల సంబురం

తొమ్మిదిరోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ వేడుకలు ఆదివారం జిల్లావ్యాప్తంగా సంబరంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా రంగుల రంగుల పూలు సేకరించి అందంగా తయారు చేశారు. బతుకమ్మలు పురవీధుల కూడలిలో చేర్చి మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. దేవాలయాల్లో, గ్రామ కూడళ్లలో, చెరువు గట్లపై ఒకే చోటకు చేరి ఆడిపాడి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం నానపెట్టిన పెసర పప్పు వాయినంగా ఇచ్చి పుచ్చుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్


గోదావరిఖని: బతుకమ్మతో చిన్నారి


సుల్తానాబాద్‌రూరల్: బతుకమ్మతో చిన్నారి


రామగిరి: కల్వచర్లలో..


ఎలిగేడు: ధూళికట్టలో..


కాల్వశ్రీరాంపూర్‌లో బతుకమ్మలతో మహిళలు


ఓదెల: గూడెంలో


ముత్తారం మండలం ఓడేడ్‌లో..


సుల్తానాబాద్‌లో..


జూలపల్లి: అబ్బాపూర్‌లో..


సుల్తానాబాద్‌రూరల్: కనుకులలో..


కమాన్‌పూర్: గోకుల్‌నగర్‌లో..

క్లుప్తంగా

మల్లన్న భక్తుల కోసం జమ్మిచెట్టు


జమ్మి మొక్క నాటుతున్న గంట రాములు

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం జమ్మి చెట్టు నాటుతున్నట్లు మాజీ జెడ్పీటీసీ గంట రాములుయాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రాజ్యసభ మాజీ సభ్యులు జోగినిపల్లి సంతోష్‌కుమార్ ఏర్పాటు చేసిన గ్రీన్‌ఇండియాలో భాగంగా గుడికోటి, ఉరికోటి జమ్మిచెట్టు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వారు పేర్కొన్నారు. హిందువుల ఐక్యత కోసం అలాయ్ బలాయ్ కోసం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆలయాల్లో, గ్రామాల్లో జమ్మి చెట్టు నాటుతున్నట్లు చెప్పారు. హరితసేన రాష్ట్ర కోఆర్డినేటర్ గర్రెపల్లి సతీశ్, చెప్యాల రాజేశ్వర్‌రావు, చింతం మొగిలి, చింతం వెంకటస్వామి, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మట్టి పోయించారు



సాక్షి స్పందన

మంథనిరూరల్: మంథని మండలం గుంజపడుగులోని ప్రధాన రహదారి నుంచి ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే రహదారిపై ఎట్టకేలకు అధికారులు మట్టి పోసి చదును చేశారు. రహదారి ఏటవాలుగా ఉండి వర్షాలకు బురదమయమై పాఠశాలకు వెళ్లే విద్యార్థులు జారిపడుతూ ప్రమాదకరంగా మారిందంటూ 11న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి కార్యదర్శి స్పందించారు. రహదారిపై మట్టిపోయించి సమస్యను పరిష్కరించారు.

వంతెనకు నిధుల మంజూరుపై హర్షం

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. వడ్కాపూర్ నుంచి, కీచులాటపల్లె మధ్యనున్న శివచెరువు మత్తడిపై వంతెన నిర్మాణానికి రూ.50లక్షల నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. విండో చైర్మన్ వేణుగోపాలరావు, మాజీ సర్పంచ్ కొత్త రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, నాయకులు సంతోష్, శ్యామ్‌రావు, జెట్టి సతీశ్, కనకట్ల నర్సింగం, వేల్పుల లింగయ్య, కందుకూరి అంజయ్య, లింగయ్యగౌడ్, మానుమండ్ల శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, కన్నం రాంనారాయణ ఉన్నారు.

రాష్ట్రీయ అవార్డు అందుకున్న ప్రమీల



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల నిఫా రాష్ట్రీయ అవార్డు అందుకుంది. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో అతిథుల చేతుల మీదుగా అవార్డుతో పాటు రూ.10వేల చెక్కు అందుకున్నారు.

కాసిపేట ఆలయంలో స్వచ్ఛభారత్

మంథనిరూరల్: మంథని మండలం గుంజపడుగు శివారులోని కాసిపేట ఆలయ ఆవరణలో బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఆలయ పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, పార్టీ మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, మండల కన్వీనర్ చిదురాల మధూకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బూడిద రాజు, మండల కార్యదర్శి బూడిద విష్ణువర్ధన్, కోశాధికారి గుమ్మడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశ్వకర్మ దేవాలయంలో స్వచ్ఛభారత్

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో సేవాపక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కాలనీ విశ్వకర్మ దేవాలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. సేవాపక్షం రామగుండం అసెంబ్లీ కన్వీనర్ మహేశ్, సంజీవ్ నాయకులతో కలిసి ఆలయ ఆవరణంలో ఆలయం చుట్టూ శుభ్రం చేశారు. పార్టీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, శ్రీను, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు అనిల్‌కుమార్, దావ రాజిరెడ్డి, లింగంనాయక్, కుమార్, శంకర్, నాగేందర్, అఖిల్‌గౌడ్, నర్సన్న, రాజమౌళి, బాలయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నక్కల ఒర్రె వంతెనపై బీఆర్‌ఎస్ రాజకీయ డ్రామా


మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మల్యాల–పోచంపల్లి గ్రామాల మధ్య నక్కల ఒర్రె వంతెనపై బీఆర్‌ఎస్ నాయకులు రాజకీయ డ్రామా చేస్తున్నారని కాంగ్రెస్‌కు చెందిన ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య అన్నారు. ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు వంతెన నిర్మాణం నిధులు మళ్లించారని అసత్య ప్రచారం చేస్తూ అమాయక రైతులను, ప్రజలను తప్పు దోవ పట్టించారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోలెవల్ వంతెన నిర్మాణానికి రూ.46లక్షలు మంజూరు చేసిందని మంజూరు పత్రాలు చూపారు. ప్రతిపాదనలు పూర్తి చేసి నిధుల మంజూరు కోసం ప్రయత్నిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మాజీ సర్పంచు దేవేందర్‌రావు, మాదాసి సతీశ్, నాయకులు శిరామకృష్ణ, రాంచంద్రం, విద్యాసాగర్‌రెడ్డి, రమేశ్, కాసర్ల మల్లారెడ్డి, సంజీవరెడ్డి, శ్రీకాంత్, దయాకర్, రవి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• రైల్వే కాంట్రాక్టు కార్మికుల నూతన కమిటీ ఎన్నిక

రామగుండం: తెలంగాణ రైల్వే కాంట్రాక్టు క్యాజువల్ అండ్ ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రామగుండం డిపో ప్రాంగణంలో రెండో మహాసభ ఎండీ.యాసిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.రామాచారి, సలహాదారు ఎస్.భిక్షపతి, అధ్యక్షుడు ఎండీ.యాసిన్, ప్రధాన కార్యదర్శి బొంకూరి మహేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సతీశ్, కోశాధికారి తిరుపతి, ఉపాధ్యక్షులు అశోక్, సరళ, ఎండీ.రఫీక్, లల్లూనాయక్, రామకృష్ణ, కార్యదర్శులు బి.శివ, జ్యోతి, ప్రదీప్, రేణుక, బాలునాయక్‌తో పాటు ఏడుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

• నియామకం

ధర్మారం: మండలంలోని కొత్తూరు పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడిగా అయిట్ల చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పద్మశాలీ సేవాసంఘం భవనంలో సభ్యులు సమావేశమై కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గాలిపెల్లి భూమయ్య, ఉపాధ్యక్షుడిగా కోడూరి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా గోనె రాజయ్య, కోశాధికారిగా బత్తుల వెంకటేశం, కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు భూమయ్య తెలిపారు.

• కొండాలక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

కమాన్‌పూర్: మండలంలోని సిద్ధిపల్లెలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తాటికొండ శంకర్, నల్లవెల్లి శంకర్, తోట రాజ్‌కుమార్, గుర్రం లక్ష్మీమల్లు, కొండ వెంకటేశ్, కొట్టె భూమయ్య, బొమ్మగాని అనిల్, రాంమూర్తి, సాయికుమార్, నారాయణ పాల్గొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి: మండల కేంద్రంలో కొండా లక్ష్మన్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. స్థానిక పద్మశాలీ గ్రామ కమిటీ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సంఘం నాయకులు మేరుగు రమేశ్, సత్యం, కొండ సత్యనారాయణ, దేవసాని ఆంజనేయులు, మహేశ్, ఉప్పుల తిరుపతి, కొండ రవీందర్, సంబారి ఆంజనేయులు, రజక సంఘం నాయకులు శ్రీనివాస్, నారాయణ, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ ఎదుల్ల కనుకయ్య, ఏఎంసీ చైర్మన్, అనిల్ ఉన్నారు.

• ధర్నా విజయవంతం చేయండి

గోదావరిఖని: లేబర్ కార్యాలయాల ఎదుట 23న జరిగే ధర్నా జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తుంగపిండి మల్లేశ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు కోరారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తూ లేబర్ అధికారుల కార్యాలయాలు, కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

• సీజనల్ వ్యాధులపై అవగాహన

పెద్దపల్లిరూరల్: సీజనల్ వ్యాధులు దరిచేరకుండా చూసేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఆదివారం అవగాహన కల్పించారు. పెద్దపల్లి మండలం హన్మంతునిపేటలో బాలుర కాలేజీ, గౌరెడ్డిపేటలో బాలికల కాలేజీకి చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు వ్యాధులు ప్రబలకుండా పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు.

• రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో ప్రతిభ

ఎలిగేడు: హైదరాబాద్‌లోని వీఆర్‌ఎస్, విజ్ఞాన జ్యోతి రెసిడెన్షియల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్–6 చదరంగం పోటీలో మండల కేంద్రానికి చెందిన కౌట్టె వీర్వచస్ ద్వితీయ బహుమతి సాధించారు.

• ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి యైటింక్లయిన్‌కాలనీ ఎస్‌టీ2–1712 క్వార్టర్‌లో నివాసం ఉంటున్న పెనుగొండ కుమార్ (38) ఆత్మహత్య చేసుకున్నాడు. ఐదేళ్ల క్రితం ఇతడికి వివాహం కాగా, కొంతకాలంగా భార్య దూరంగా ఉండడంతో తల్లితో కలిసి క్వార్టర్లో ఉంటున్నారు. ఆదివారం సాయంత్రం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఇంకా ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ ప్రసాద్‌రావు తెలిపారు.

• డయాలసిస్ పేషెంట్లకు బియ్యం అందజేత

గోదావరిఖనిటౌన్: స్థానిక మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని జన్మదినం సందర్భంగా ఆదివారం స్థానికంగా ఉన్న డయాలసిస్ పేషెంట్లకు బియ్యం బ్యాగులు అందజేశారు. అనంతరం స్థానిక విఠల్‌నగర్‌లోని అమ్మపరివార్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాశ్, దయానంద్ గాంధీ, రాజేశ్, శేఖర్, నగేష్, కుమార్ పాల్గొన్నారు.

• నేటి నుంచి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 22వ డివిజన్ ఫెర్టిలైజర్‌సిటీ టౌన్‌షిప్‌లోని శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నుంచి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. 26న ఆలయంలో కుంకుమపూజ, అన్నప్రసాద వితరణ, 30న మూలమంత్ర చండీహోమం నిర్వహిస్తామన్నారు.

• యూరియా బస్తాల పంపిణీ

ఎలిగేడు: మండల కేంద్రంలోని రైతువేదికలో 450 యూరియా బస్తాలను ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున, 18బాటిళ్ల నానోయూరియా, ముప్పిరితోటలోని 340 యూరియా బస్తాలు, లోకపేటలో 100యూరియా బస్తాలు ఆదివారం పంపిణీ చేసినట్లు ఏవో ఉమాపతి తెలిపారు. సరైన సమయంలో సరిపడా యూరియా అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు. సీఈవో కౌట్టె విక్రమ్, ఏఈవోలు శరణ్య, గణేశ్, సురేశ్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబు


మంత్రపురి మహాలక్ష్మీ అమ్మవారు

మంథని: శరన్నవరాత్రి ఉత్సవాలకు జిల్లాలోని అమ్మవారి ఆలయాలు ముస్తాబయ్యాయి. సోమవారం నుంచి అక్టోబర్ 2 వరకు ఉత్సవాలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో అతి పురాతన ఆలయాల్లో మంత్రపురి మహాలక్ష్మీ దేవాలయం ఒకటి. ఈ దేవాలయంలోని విగ్రహాన్ని ఆరో శతాబ్దంలో ఆదిశంకరులు ప్రతిష్ఠించినట్లు పూజారులు చెప్తారు. రావులచెరువు కట్టపై దేవాలయం వెలసింది. చెరువులో విరగబూసే కమల పువ్వులతో అమ్మవారిని పూజిస్తారు. తొమ్మిది రోజుల పాటు అఖండ భజన, దీపారాధన నిర్వహిస్తారు. 29న అమ్మవారి శోభాయాత్ర గోపాల కాలువలు(ఉట్టి పగలకొట్టడం) వైభవంగా నిర్వహిస్తారు.

ఎమ్మెల్సీకి పరామర్శ



పెద్దపల్లిరూరల్: శాసనమండలి సభ్యుడు తానిపర్తి భానుప్రసాదరావు తల్లి మరణించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే విజయరమణారావు ఎమ్మెల్సీని పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసానికి వెళ్లి స్వర్గీయ ప్రేమలత చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

పంచాయతీ కార్మికుల బకాయి వేతనాలివ్వాలి

పెద్దపల్లిరూరల్: పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ముత్యంరావు కోరారు. పెద్దపల్లిలోని జిల్లా ఆఫీసులో ఆదివారం జిల్లా 4వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. 24న ధర్మారంలోని ఆకుల రాజయ్య ప్రాంగణంలో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పంచాయతీలో పనిచేసే సిబ్బందికి మూడునెలల వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. మల్టీపర్పస్ విధానంతో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.20లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు రవీందర్, ఖాజా, లచ్చయ్య, అశోక్, రాంచందర్, శారద, ముస్తఫా, భాస్కర్, గంగాధర్, రవికుమార్ ఉన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ముత్తారం: మండలంలోని ధర్యపూర్ మోడల్‌స్కూల్ విద్యార్థులు ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచారు. అండర్–17 కబడ్డీ పోటీల్లో మొదటి స్థానంలో పదో తరగతి విద్యార్థులు ఎస్.శ్రావణ్ కుమార్, ఎస్.హర్షవర్ధన్, ఖోఖోలో మొదటి స్థానంలో ఎస్.సిద్ధు ప్రతిభ కనబరిచారు. అండర్–14 ఖోఖోలో మొదటి స్థానంలో బి.అక్షిత్‌కుమార్, ఎస్.శశివర్ధన్ గెలుపొందారు. వీరిని ప్రిన్సిపాల్ కేసరి సంతోష్‌కుమార్, పీఈటీ డైరెక్టర్ స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు.

సీఎంను కలిస్తే ఫేక్ న్యూస్ అంటారా?


మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: కార్మికుల సమస్యలపై సీఎంను కలిసి వినతి పత్రం ఇస్తే ఫేక్‌న్యూస్ అంటారా? కార్మికులను ఏఐటీయూసీ మోసం చేస్తోందని తప్పుడు ప్రచారం చేస్తారా అని ఆ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లాగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీడీకే–5 ఓసీపీపై ఆదివారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తమ యూనియన్ ధర్నా నిర్వహించిన అనంతరం ప్రభుత్వం పిలుపు వచ్చిందన్నారు. దీంతో తమ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్, యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. దీనికి హెచ్‌ఎంఎస్ నాయకులు సీఎం ఢిల్లీలో ఉన్నారని, పాత ఫొటో పెట్టి కార్మికులను మోసం చేశారని తప్పుడు ప్రచారం చేశారని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది తమ యూనియన్ మాత్రమే అన్నారు. గేట్ మీటింగ్‌లో నాయకులు ఆరెల్లి పోశం, మాదన మహేశ్, రంగు శ్రీను, గుర్రం ప్రభుదాస్, బోగ సతీశ్‌బాబు, ఎం.చక్రపాణి పాల్గొన్నారు.


పోలీస్‌స్టేషన్‌లో పెరిగిన చెట్లు


పాత్కపల్లి పోలీస్‌స్టేషన్

పచ్చని ఠాణా

• పచ్చదనం, బంతిపూలతో ఆహ్లాదకరంగా పొత్కపల్లి పోలీస్‌స్టేషన్

ఓదెల: మండలంలోని పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పచ్చదనం, బంతిపూల సాగుతో ఆహ్లాదాన్ని సంతరించుకుంది. పెద్దపల్లి డివిజన్‌లో ఎక్కడలేని విధంగా పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సై దికొండ రమేశ్ పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేకంగా శ్రద్ధతో సొంత ఖర్చులతో బంతిపూల సాగు చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచుల కోసం పోలీస్‌సిబ్బంది కోసం బంతిపూలు ప్రత్యేకంగా సాగు చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో పచ్చని చెట్లు కనువిందు చేస్తున్నాయి. ఇటీవల రామగుండం సీపీ అంబర్‌కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ గజ్జి కృష్ణ పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ సందర్శించినప్పుడు పరిసరాలు, పచ్చదనం పరిశీలించి ఎస్సైని అభినందించారు.

పోయిరావమ్మా బొడ్డెమ్మా..

సుల్తానాబాద్: పట్టణంలోని గాంధీనగర్‌లో ఆదివారం బొడ్డెమ్మ నిమజ్జనం చేశారు. ఊరేగింపుతో ఆటపాటలతో బొడ్డెమ్మ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

ఎలిగేడు: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో బొడ్డెమ్మ నోము వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమావాస్యకి తొమ్మిదిరోజుల ముందు మట్టితో తయారు చేసిన బొడ్డెమ్మకు అమావాస్య రోజు వరకు తీరొక్క పూలతో అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించుకున్నారు. చివరిరోజు కావడంతో బొడ్డెమ్మను నోముకుని ఎత్తుకున్న తర్వాత పసుపుతో చేసిన గౌరమ్మను పూజించారు. పసుపును గంధంగా పూసుకుని ప్రసాదాలను వాయినంగా ఇచ్చుకున్నారు. అనంతరం నిమజ్జనం చేశారు.


సుల్తానాబాద్‌లో బొడ్డెమ్మ నిమజ్జనం


ఎలిగేడులో బొడ్డెమ్మతో ఆర్యవైశ్య మహిళలు